# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ

## 10వ తరగతి ప్రశ్నాపత్రం రూపకల్పన – మార్గదర్శకాలు

## ప్రథమ భాష - కాంపోజిట్ తెలుగు

## (అ) భారత్వ పట్టిక

| సామర్థ్యం | మార్కులు (60) | ప్రశ్నలకు మార్కులు |
|---|---|---|
| I. అవగాహన ప్రతిస్పందన | 15 | |
| 1. పరిచిత గద్యం (ఉపవాచకం)<br>2. పరిచిత పద్యం (చుక్కగుర్తు గల పద్యాలు)<br>3. అపరిచిత గద్యం/పద్యం | (05)<br>(05)<br>(05) | 5x1మార్కు=5<br>1x5 మార్కులు =5<br>5x1 మార్కు =5 |
| II. వ్యక్తీకరణ – సృజనాత్మకత | 30 | |
| 1. లఘు సమాధాన ప్రశ్నలు<br>2. వ్యాసరూప ప్రశ్నలు<br>అ) పద్యభాగం ప్రశ్నలు<br>ఆ) గద్యభాగం ప్రశ్నలు<br>ఇ) ఉపవాచకం ప్రశ్నలు<br>3. సృజనాత్మక ప్రశ్నలు | (9)<br><br>(05)<br>(05)<br>(05)<br>(06) | 3x3 మార్కులు =9<br><br>1x5 మార్కులు =5<br>1x5 మార్కులు =5<br>1x5 మార్కులు =5<br>1x6 మార్కులు =6 |
| III. భాషాంశాలు – (MCQs) | (15) | |
| 1) పదజాలం<br>2) వ్యాకరణాంశాలు | (8)<br>(7) | 8x1మార్కు=8<br>7x1మార్కు=7 |

**10వ తరతి – ప్రథమభాష – తెలుగు కాంపోజిట్ కోర్సు**

**ప్రశ్న పత్రం – మార్గదర్శకాలు**

(10th class 1st Lang. Telugu Composite Course - Question paper – Guidelines)

- ప్రశ్నపత్రం తయారీలో ముందుగా భాషాసామర్థ్యాల ఆధారంగా నిర్దేశించిన భారత్వ పట్టిక (Blue print) ను పరిశీలించి, అవగాహన చేసుకోవాలి.
- ప్రశ్నల రకాల వారీగా రూపొందించిన భారత్వాన్ని (Weightage of type questions) ఖచ్చితంగా పాటించాలి.
- పాఠ్యపుస్తకంలో అభ్యాసాలలో ఇచ్చిన ప్రశ్నలను, పదజాలాన్ని, వ్యాకరణాంశాలలో ఇచ్చిన ఉదాహరణలను ప్రశ్నపత్రంలో నేరుగా ఇవ్వకూడదు.
- ఆయా పాఠాలలో, వ్యాకరణాంశాలలో చర్చించిన విషయాలు / భావనలు ఆధారంగా ప్రశ్నలు ఇవ్వాలి.
- గైడ్లు, స్టడీ మెటీరియల్స్, కృశ్చన్ బ్యాంకులు నుండి ప్రశ్నలు సేకరించి ఇవ్వరాదు.
- జవాబులు బట్టీపట్టి రాసేలా ప్రశ్నలు ఉండకూడదు.
- ప్రశ్నపత్రంలోని ప్రశ్నలు విద్యార్థులను ఆలోచింపచేసేవిగా, వారి అవగాహనను పరిశీలించేవిగా ఉండాలి.
- ఇచ్చిన ప్రశ్నలలో **50%** ప్రశ్నలు సరాసరి (Average) గా అందరూ చేసే విధంగా ఉండాలి. **30%** ప్రశ్నలు సాధారణ స్థాయి కన్నా కొంచెం కాఠిన్యత స్థాయి (Critical) లో ఉండాలి.
- లఘుసమాధాన ప్రశ్నలకు, వ్యాసరూప సమాధాన ప్రశ్నలకు ఎటువంటి ప్రశ్నలు అడగాలో నిర్ధారించుకొని ప్రశ్నలు అడగాలి. ఉదాహరణ వ్యాసరూప సమాధాన ప్రశ్నను లఘుసమాధాన ప్రశ్నగా ఇవ్వకూడదు. అట్లే లఘు ప్రశ్నలకు వ్యాసరూపంలో ఇవ్వకూడదు.
- ప్రశ్నలలో స్పష్టత ఉండాలి. చదువగానే ప్రశ్న ఉద్దేశం అర్థమయ్యేలా ఉండాలి.
- పదవ తరగతి సాధారణ తెలుగు (General Telugu) పాఠ్యపుస్తకంలో **12** పాఠాలున్నాయి. ఉపవాచకంగా రామాయణం ఉన్నది. దీనిని **100** మార్కులకు నిర్వహిస్తున్నారు. ఈ **100** మార్కులలో FA కు **20** మార్కులు, సమ్మేటివ్ పరీక్షకు **80** మార్కులు ఉన్నాయి.
- కాంపోజిట్ తెలుగులో సమ్మేటివ్ పరీక్షలో తెలుగు **60** మార్కులు, సంస్కృతం **20** మార్కులకు ఉంటాయి. వీటిని పేపర్-**1**, పేపర్-**2**గా నిర్వహించాలి.
- కాంపోజిట్ తెలుగుకు సాధారణ తెలుగు (General Telugu)లో గల **12** పాఠాలలో **8** పాఠాలే ఉంటాయి. సాధారణ తెలుగులో ఉన్న ఎవరి భాష వాళ్లకు వినసొంపు, గోల్కొండ పట్టణం (గద్య పాఠాలు), నగర గీతం, జీవన భాష్యం (పద్య భాగం) పాఠాలను కాంపోజిట్ తెలుగు విద్యార్థులు చదువనవసరం లేదు.

- ప్రథమ భాష – తెలుగులో మొత్తం 60 మార్కులకు ప్రశ్నపత్రం ఉండాలి.
- ఇందులో part-A 45 మార్కులకు, Part-B 15 మార్కులకు ఇవ్వాలి.
- Part-A లో 'అవగాహన – ప్రతిస్పందన, వ్యక్తీకరణ-సృజనాత్మకత' సామర్థ్యాలకు చెందిన ప్రశ్నలు ఇవ్వాలి.
- Part-Aలో 'అవగాహన – ప్రతిస్పందన' సామర్థ్యంలో పరిచిత గద్యం (Known passage), పరిచిత పద్యం (known poem), అపరిచిత గద్యం/పద్యం (unknown passage or poem) మూడు అంశాలకు చెందిన ప్రశ్నలు ఇవ్వాలి.
- Part-B లో 'భాషాంశాల' (పదజాలం, వ్యాకరణం)కు చెందిన ప్రశ్నలు ఇవ్వాలి. ఇవి బహుళైచ్ఛిక (MCQ) రూపంలోనే ఉండాలి.
- సంస్కృతం **20** మార్కులకు కాబట్టి **4** నుండి **6** పాఠాల వరకు ఉండవచ్చు.
- F.A.ను ఒక సంవత్సరాలంలో **4** సార్లు నిర్వహిస్తాం. వీటి సగటు మార్కులను SSC బోర్డుకు పంపిస్తారు. కాబట్టి మూడు F.A లను తెలుగులో, చివరి **4వ** F.A. **ను** సంస్కృతంలో నిర్వహించాలి.
- సంస్కృతంలో F.A. ను నిర్వహించేటప్పుడు పుస్తక సమీక్షకు **5** మార్కులకు, రాతపనిని 5 మార్కులకు, ప్రాజెక్టు పనిని **5** మార్కులకు, లఘు పరీక్షను **5** మార్కులకు నిర్వహించాలి.
- పుస్తక సమీక్షను తెలుగులో నిర్వహించిన విధంగానే ఏవైన కథలు / పాటలు / గేయాలు / వ్యాసాలు మొదలగు వాటి ఆధారంగా సమీక్ష రాయాలి. దీనికి **10** మార్కులు కేటాయించి **5**కు తగ్గించి నమోదు చేయాలి. ఈ సమీక్షలో ప్రాథమిక వివరాలు, చదివిన అంశం, దాని గురించి అభిప్రాయం అనే శీర్షికలు ఉండాలి. సమీక్ష మొత్తం సంస్కృతంలోనే రాయాలి.
- సంస్కృత పాఠ్యపుస్తకంలో ప్రతిపాఠంలోని అభ్యాసాలకు పిల్లలు సొంతంగా జవాబులు రాయాల్సి ఉంటుంది. ప్రతిపాఠానికి రాతపనులకు **10** మార్కులు కేటాయించాలి. జనవరి నెల వరకు పూర్తి అయిన పాఠాల ఆధారంగా మొత్తం పాఠాల మార్కులను సగటు తీసుకొని **5**కు కుదించి నమోదు చేయాలి.
- అట్లాగే ప్రాజెక్టుపని విషయంలో ఒక్కొక్క పాఠంలో ఇచ్చిన ప్రాజెక్టు పనిని ఆ పాఠం పూర్తి కాగానే చేయించవలసిన పనిలేదు. మొత్తం ప్రాజెక్టు పనులలో ఏదైనా ఒక ప్రాజెక్టు పనిచేస్తే సరిపోతుంది. ప్రాజెక్టు పనిలో ప్రాథమిక వివరాలు, తెలుసుకొన్న లేదా సేకరించిన సమాచారం, ప్రాజెక్టు పని వల్ల కలిగిన ప్రయోజనం మొదలైన వివరాలు ఆయా శీర్షికలతో రాయాల్సి ఉంటుంది. దీనికి **10** మార్కులు కేటాయించి **5** మార్కులకు నమోదు చేయాలి.
- లఘు పరీక్షను కూడా తెలుగులో వలె **20** మార్కులకు నిర్వహించాలి. దీనిలో స్వీయరచన, సృజనాత్మకతకు చెందిన ఒక్కొక్క ప్రశ్న ఇవ్వాలి. అట్లే అవగాహన ప్రతిస్పందన, పదజాలం, వ్యాకరణాంశాల నుండి ఏదైనా ఒక అంశానికి చెందిన ప్రశ్నలు ఇవ్వాలి. వీటిని **20** మార్కులకు నిర్వహించిన తరువాత **5** మార్కులకు కుదించి నమోదు చేయాలి.

## ప్రశ్నల స్వభావం

I. **అవగాహన ప్రతిస్పందన**

**1.పరిచిత గద్యం :** **5** x 1 = 5 **మార్కులు**

- పరిచిత గద్యంలో ఉపవాచకానికి సంబంధించిన పేరాగ్రాఫ్ లు ఇవ్వాలి.
- ఇవి **8** నుండి **10** వాక్యాలతో కూడి రెండు పేరాగ్రాఫ్ లుగా ఉండాలి.
- వీటికి సంబంధించిన **5** ప్రశ్నలు ఇవ్వాలి.
- ప్రశ్నలకు జవాబులు, ప్రశ్నలను తయారుచేయడం, పట్టికలు పూరించడం, బహుళైచ్ఛిక ప్రశ్నలవంటివి ఇవ్వవచ్చు.
- ఒక్కొ ప్రశ్నకు **1** మార్కు

**2.పరిచిత పద్యం :** 1 x 5 = 5 **మార్కులు**

- పరిచిత పద్యం ప్రశ్నలో పాఠ్యపుస్తకంలోని చుక్క (*) గుర్తు ఉన్న పద్యాలను మాత్రమే ఇవ్వాలి.
- పద్యాన్ని పూరించి భావాన్ని రాయమనిగాని లేదా పద్యాన్ని ఇచ్చి ప్రతిపదార్థం రాయమనిగాని ఇవ్వాలి. ఐతే ఏదైనా ఒకే అంశాన్ని ఇంటర్నల్ ఛాయిస్ గా ఇవ్వాలి.
- అనగా పద్యం పూరించి భావం రాయాల్సిన ప్రశ్నలనే రెండు ఇవ్వాలి. వీటిలో ఒక దానికి జవాబు రాయమని లేదా పద్యం ఇచ్చి ప్రతిపదార్థం రాయమనే ప్రశ్నలు రెండు ఇచ్చి ఒక దానికి జవాబు రాయమనిగాని ఇవ్వాలి.
- ఈ ప్రశ్నకు **5** మార్కులు

**3.అపరిచిత గద్యం/పద్యం :** **5** x **1** = **5** **మార్కులు**

- ఈ ప్రశ్నలో అపరిచిత గద్యంగాని, అపరిచిత పద్యంగాని ఏదోఒకటి మాత్రమే ఇవ్వాలి.
- ఆ గద్యం/పద్యం కు సంబంధించిన ప్రశ్నలు **5** ఇవ్వాలి.
- ఈ **5** ప్రశ్నలు ఒకటి లేదా రెండు వాక్యాలలో జవాబులు రాసేలా ఉండాలి.
- అపరిచిత గద్యం ఇస్తే అది వైజ్ఞానిక లేదా సామాజిక లేదా పర్యావరణ సంబంధితమైనవి లేదా విలువలకు సంబంధించినవిగా ఉండాలి.
- ఈ గద్యం పేరాకు **8** వాక్యాల చొప్పున రెండు పేరాలుగా గాని / 16-20 వాక్యాలతో కూడిన సంభాషణ కరపత్రాలు /ముందుమాట వంటివి ఇవ్వవచ్చు.
- అపరిచిత పద్యం ఐతే ఆ పద్యం సరళమైనదిగా, సులభమైనదిగా బాగా ప్రాచుర్యం చెందిన శతకాల నుండి ఇవ్వాలి.
- ప్రతి ప్రశ్నకు ఒక మార్కు

**II.వ్యక్తీకరణ సృజనాత్మకత :**

1.**లఘు సమాధాన ప్రశ్నలు** : **3**x3=**9 మార్కులు**

- ఇందులో **3** ప్రశ్నలు ఏ ఛాయిస్ లేకుండా ఇవ్వాలి. ఇందులో ఒక్క ప్రశ్న తప్పనిసరిగా కవి పరిచయానికి చెందినదై ఉండాలి.
- ఒక్కో ప్రశ్నకు **3** మార్కులు

**2.వ్యాసరూప ప్రశ్నలు :** **3**x**5=15 మార్కులు**

- ఇందులో ఒక ప్రశ్న పద్యభాగం నుండి ఒక ప్రశ్న గద్యభాగం నుండి ఒక ప్రశ్న ఉపవాచకం నుండి, ఒక ప్రశ్న సృజనాత్మకతకు చెందినదై ఉండాలి.
- పద్య, గద్య, ఉపవాచకం ప్రశ్నలు ఇంటర్నల్ ఛాయిస్ గా ఇవ్వాలి. అనగా ఒక్కొక్క విభాగంలో **2** ప్రశ్నలు ఇచ్చి ఒక దానికి జవాబు రాయమనాలి.
- అనగా పద్యభాగంలో రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు జవాబు రాయమనాలి, గద్యభాగంలో రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు జవాబు రాయమనాలి, ఉపవాచకంలో రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు జవాబు రాయమనాలి,
- ఈ ప్రశ్నలు పాఠ్యపుస్తకంలో ఉన్నవి ఉన్నట్టుగా ఇవ్వరాదు.
- ఈ ప్రశ్నల స్వభావం విశ్లేషణాత్మకంగా అభిప్రాయాన్ని తెలిపే విధంగా, వ్యాఖ్యానించేలా, సారాంశాన్ని తెలిపే విధంగా తగిన కారణాలను సమర్థిస్తూ లేదా విభేదిస్తూ రాసే విధంగా, ప్రత్యక్ష భాగస్వామి అయినపుడు స్పందించే విధంగా విద్యార్థి ఆలోచించి సొంతంగా రాసే విధంగా ప్రశ్నలు ఇవ్వాలి.
- ప్రతి ప్రశ్నకు **5** మార్కులు

**3.సృజనాత్మకత** 1x6=6 **మార్కులు**

- సృజనాత్మకతకు సంబంధించిన ప్రశ్నలు **2** ఇవ్వాలి. ఇందులో ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి.
- సృజనాత్మకతకు సంబంధించిన ప్రశ్నలో వివిధ రకాల సృజనాత్మక అంశాల ఆధారంగా (వర్ణన/కథ/లేఖ/వ్యాసం/గేయం/సంభాషణ/కవిత/సూక్తులు/నినాదాలు/కరపత్రం/ఆహ్వాన పత్రం/ఇంటర్వ్యూ/ప్రశ్నావళి మొదలగునవి) ప్రశ్నలు ఇవ్వాలి.
- సృజనాత్మకతకు సంబంధించిన ప్రశ్నకు **6** మార్కులు

Part-B 20x1=20 **మార్కులు**

- Part-B నందు భాషాంశాలకు చెందిన ప్రశ్నలు ఇవ్వాలి.
- ఇందులో **8** ప్రశ్నలు పదజాలానికి సంబంధించినవి, **7** ప్రశ్నలు వ్యాకరణాంశాలకు సంబంధించినవి ఇవ్వాలి.
- పదజాలానికి సంబంధించిన ప్రశ్నలలో మొదట తప్పనిసరిగా రెండు పదాలు ఇచ్చి వాటితో సొంత వాక్యాలు రాయమని ఇవ్వాలి.
- మిగతా **6** ప్రశ్నలు పర్యాయ పదాలు, నానార్థాలు, అర్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, ప్రకృతి – వికృతులకు చెందిన ప్రశ్నలు ఇవ్వాలి.
- వీటిని బహుళైచ్ఛిక (MCQ) ప్రశ్నలుగా ఇవ్వాలి.
- వీటిని పాఠ్యాంశాల ఆధారంగా ఇవ్వాలి.
- వ్యాకరణాంశాలలో సంధులు, సమాసాలు, ఛందస్సు, అలంకారాలు, వాక్యాలు (సంశ్లిష్ట, సంయుక్త, కర్తరి, కర్మణి, పత్యక్ష/పరోక్ష కథన, ఆధునిక వాక్యాలు)మొదలగు అంశాలకు సంబంధించిన ప్రశ్నలు ఇవ్వాలి.
- వ్యాకరణాంశ ప్రశ్నలు **10** వ తరగతి వరకు పరిచయం చేసిన వ్యాకరణాంశాలలో ఇవ్వాలి.
- వీటిని బహుళైచ్ఛిక (MCQ) ప్రశ్నలుగా ఇవ్వాలి.
- ఒక్కొ ప్రశ్నకు **1** మార్కు.

**03 T (A)**

# మాదిరి ప్రశ్నాపత్రం

## 10వ తరగతి ప్రథమ భాష తెలుగు (కాంపోజిట్ కోర్సు)

**సమయం: 2.00** గంటలు **మార్కులు: 60**

---

**సమయం: 1.30** ని.లు పార్టు-ఎ **మార్కులు: 45**

***

I. **అవగాహన - ప్రతిస్పందన**

అ) కింది గద్యాన్ని చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు 1,2 వాక్యాలలో జవాబులు రాయండి. 5 × 1 = 5

మహాబలుడైన మారుతి సూర్యునికి, మహేంద్రునికి, వాయువునకు, బ్రహ్మకు, ఇతర దేవతలకు నమస్కరించాడు. తన శరీరాన్ని పెంచాడు. ఒళ్ళు విరిచాడు, ప్రళయకాల మేఘగర్జనలా మహానాదం చేశాడు. చేతులను నడుము మీద ఉంచాడు. పాదాలను దట్టించాడు. చెవులను రిక్కరించాడు. తోకను విదల్చాడు. అంగదాది మహా వీరులతో "వాయువేగంతో సాగిపోయే రామబాణం లాగ లంకకు వెళతాను. అక్కడ సీతామాతను చూడలేకుంటే అదే వేగంతో స్వర్గానికి వెళ్లడం, అక్కడ కూడ సీతామాత దర్శనం కాకుంటే రావణుని బంధించి తీసుకువస్తా. ఏది ఏమైనా కార్యసఫలతతో తిరిగి వస్తా"నని పలికాడు. ఒక్క ఉదుటన అంతరిక్షంలోకి ఎగిరాడు. శ్రీరామ కార్యమునకు వెళుతున్న హనుమంతునికి సూర్యుడు తాపాన్ని కలిగించలేదు. వాయువు చల్లగా ప్రసరించాడు. దేవతలు, గంధర్వులు, మహర్షులు కీర్తించారు.

సముద్రంపై సాగిపోతున్న హనుమంతున్ని చూసి సాగరుడు సహాయపడదలచాడు. తానింత వాడు కావడానికి ఇక్ష్వాకు ప్రభువపైన సగరుడే కారణమని సాగరుని అభిప్రాయం. ఆ ఇక్ష్వాకు కులతిలకుడైన శ్రీరాముని కార్యం కోసం వెళుతున్న హనుమంతునికి శ్రమ కలగకూడదనుకున్నాడు. సముద్రంలో ఉన్న మైనాకున్ని బయటకు రమ్మన్నాడు. అతని బంగారు గిరి శిఖరాల మీద హనుమంతుడు ఒకింతసేపు విశ్రాంతి తీసుకోగలడని భావించాడు. మైనాకుడు సరేనన్నాడు. ఒక్కసారిగా సముద్రం మధ్య నుండి పైకి లేచాడు. అకస్మాత్తుగా పైకి లేచిన మైనాకున్ని తనకు ఆటంకంగా తలచాడు మారుతి. తన ఎదతో నెట్టి వేశాడు. మైనాకుడు అబ్బురపడ్డాడు. మానవ రూపంలో గిరి శిఖరం మీద నిలచాడు. సముద్రుని కోరికను తెలిపాడు. హనుమంతుడు మైనాకునితో "నీ ఆదర పూర్వకమైన మాటలకు తృప్తి పడ్డాను. ఆతిథ్యం అందుకున్నట్టే భావించు, సమయం లేదు. ఆగడానికి వీలులేదు". అని చెప్పి చేతితో అతన్ని తాకాడు. ఆతిథ్యం గ్రహించినట్లుగా తెలిపి ముందుకు సాగాడు.

1. హనుమంతుడు అంతరిక్షంలోకి ఎగిరేముందు చేసిన విన్యాసాలను బట్టి నీకేమర్థమైంది?

2. హనుమంతుడు 'సీతామాత దర్శనం' విషయంలో ఎటువంటి నిర్ణయంతో ఉన్నాడు?

3. హనుమంతుడు అంతరిక్షంలోకి ఎగరగానే ఎవరెవరు ఏ విధంగా సహకరించారు?

4. సముద్రుడు మైనాకున్ని ఎందుకు బయటకు రమ్మన్నాడు? సముద్రుడు ఏమని అభిప్రాయపడ్డాడు?

5. హనుమంతుడు మైనాకుని సహాయాన్ని ఎలా స్వీకరించాడు?

**ఆ) ఈ కింది పద్యాలలో ఏదైనా ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి. 1 x 5 = 5**

6. నిరయంబైన, నిబంధమైన ............... ధీవర్యవేయేటికిన్

లేదా

నీ యొడిలోన పెంచితివి .................. జిగి మెండు మాతరో.

**ఇ) కింది పద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 x 1 = 5**

పాలను గలసిన జలమును
పాల విధంబుననె యుండుఁ బరికింపంగా
బాల చవిజెఱచుఁ గావునఁ
బాలసుడగు వాని పొందు వలదుర సుమతీ

7. జలము పాలుగా ఎప్పుడు అనిపిస్తుంది?

8. పరికింపంగా అనగా ఏమిటి?

9. పాలసుడనగా ఎవరు?

10. ఈ పద్యం ఏ శతకం లోనిది?

11. పై పద్యాన్ని రాసింది ఎవరు?

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత**

**అ) ఈ కింది ప్రశ్నలకు 5 లేదా 6 వాక్యాలలో జవాబులివ్వండి. 3 x 3 = 9**

12. రాజు రివాజులు బూజుపట్టాయని కవి ఎందుకన్నాడు?

13. డాll దాశరథి కృష్ణమాచార్యులు గురించి మీ సొంతమాటల్లో రాయండి.

14. సాంఘిక దురాచారాలు అంటే మీకేం అర్థమయ్యింది?

**ఆ) కింది ప్రశ్నలకు 10 నుండి 12 వాక్యాలలో జవాబులివ్వండి. 3 x 5 = 15**

15. "కొత్త బాట' ఆధారంగా అక్క స్వభావాన్ని విశ్లేషిస్తూ రాయండి.

లేదా

సామాజిక దురాచారాలను నిర్మూలించడానికి భాగ్యరెడ్డి వర్మ ఏ రకంగా కృషి చేశాడో వివరించండి.

**16.** శతక పద్యాలు నేటి విద్యార్థులకు నైతిక విలువలను ఎలా పెంపొందిస్తాయో వివరించండి**?**

లేదా

దానశీలం పాఠం ఆధారంగా నేటి సమాజంలో ఏఏ సందర్భాలలో దానం చేయవలసి వస్తుందో వివరించండి**.**

**17.** రామాయణం చదవడం ద్వారా మనలో ఎటువంటి విలువలను పెంపొందించుకొనవచ్చునో రాయండి**.**

లేదా

దశరథుడు చేసిన 'పుత్రకామేష్టి' యాగం గురించి రాయండి**.**

**ఇ) సృజనాత్మకత**

**అ) కింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు రాయండి.** **1 x 6 = 6**

**18.** మీ పాఠశాలలో జరిగిన మాతృభాషా దినోత్సవం గురించి మీ మిత్రుడికి **/** మిత్రురాలికి లేఖ రాయండి**.**

లేదా

సెల్ ఫోన్ల వల్ల లాభనష్టాల గురించి ఇద్దరు మిత్రుల మధ్య సంభాషణ రాయండి**.**

***

**03 T (B)**

# Telugu, Paper – I
## (First Language)
## (Composite Course)
## CLASS – X
## Part B

**సమయం: 2 గంటలు ]** **[గరిష్ట మార్కులు: 60**

**సమయం: (30 నిమిషాలు Part-B** **మార్కులు: 15**

---

**సూచనలు:**

i. విద్యార్థులు సమాధానములను ఈ ప్రశ్న పత్రములోనే నిర్ధేశించిన విధంగా సంబంధించిన ప్రశ్నలకు కింది ఇచ్చిన ఖాళీ స్థలం / బ్రాకెట్లలోనే రాయాలి.

ii. సమాధానములు రాసి దీనిని **Part-A** సమాధాన పత్రంలో జత చేయాలి.

**మార్కులు: 15**

**I. భాషాంశాలు**

**అ. పదజాలం –** **8 మార్కులు**

**కింది పదాలను సొంత వాక్యాలలో ప్రయోగించండి.**

**19.** చిత్తశుద్ధి ............................................................

**20.** మహమ్మారి .........................................................

కింది ప్రశ్నలకు సరైన జవాబును గుర్తించి **(A,B,C,D)** సంకేతాన్ని గుర్తించి బ్రాకెట్లలో రాయండి.

**21.** ఆలయంలో ఉత్సవ కార్యక్రమాలల్లో భాగంగా చండీక్ర<u>తువును</u> నిర్వహించుదురు......... గీత గీసిన పదానికి అర్థం ( )

**A)** యత్నము **B)** బోదము **C)** యజ్ఞము **D)** పండుగ

**22.** తెలుగు భాష <u>సొంపు</u> చెప్పడానికి వీలుపడదు. గీత గీసిన పదానికి అర్థం ( )

**A)** ఆనందం **B)** గొప్పదనం **C)** అందం **D)** తియ్యదనం

**23.** బంగారం, హేమం అనే పదానికి పద్యాయ పదాలు గల పదం ( )

**A)** రజతం **B)** సీసం **C)** తరగం **D)** స్వర్ణం

24. తల్లిదండ్రుల ఆజ్ఞను ఎల్లప్పుడూ పాటించాలి. **ఈ వాక్యంలో గీత గీసిన పదానికి వికృతిపదం** ( )

A) ఆజ్ఞ B) ఆన C) అనుజ్ఞ D) ఆనతి

25. మంచి మిత్రుడు వంద పుస్తకములలో సమానం ( )

(గీత గీసిన పదానికి గల వేరు వేరు అర్థాలు)

A) స్నేహితుడు, సఖుడు B) చంద్రుడు, సూర్యుడు

C) ఇంద్రుడు, చంద్రుడు D) మిత్రుడు, సూర్యుడు

26. 'దశరథుని పుత్రుడు' .......... దీనికి సరిపోవు వ్యుత్పత్తి పదం ( )

A) శ్రీరాముడు B) ధశరథనందనుడు C) దాశరథి D) దశరథుడు

**ఆ) వ్యాకరణాంశాలు** **మార్కులు : 7**

కింది ప్రశ్నలకు సరైన జవాబును గుర్తించి **(A,B,C,D)** సంకేతాన్ని గుర్తించి బ్రాకెట్లలో రాయండి.

27. ఇవ్విధము' - ఏ సంధి గుర్తించండి ( )

A) అత్వసంధి B) ఉకార సంధి C) త్రిక సంధి D) సవర్ణదీర్ఘ సంధి

28. దశదిక్కులు – సమాసము పేరు ( )

A) ద్వంద్వ సమాసం B) ద్విగు సమాసం

C) రూపక సమాసం D) కర్మధారమ సమాసం

29. 'భ-ర-న-భ-భ-ర-వ' అను గుణములు గల పద్యం ( )

A) ఉత్పలమాల B) చంపకమాల C) శార్ధూలం D) మత్తేభం

30. మా ఇంటి ముందటి పొడవైన చెట్లు ఆకాశాన్ని తాకుతున్నాయి. ( )

A) ఉపమాలంకారం B) రూపకాలంకారం C) అతిశయోక్తిలంకారం D) ఉత్ప్రేక్షలంకారం

31. పోతన తెలుగులో భాగవతాన్ని రచించాడు. ఇది ఏ వాక్యం? ( )

A) కర్తరి వాక్యం B) కర్మణి వాక్యం C) సంయుక్త వాక్యం D) సంశ్లిష్టవాక్యం

32. గతంలో నాకిచ్చిన రెండు వరాలను అడిగాను. నిన్ను దృష్టిలో ఉంచుకొని వాటిని ఉల్లంఘించేందుకు చూస్తున్నారు. వాటిని నువ్వు పాటిస్తావని ప్రమాణం చేస్తే చెపుతాను అన్నది కైకేయి. ఇది ఏ రకమైన వాక్యం? ( )

A) ప్రత్యక్ష కథనం B) పరోక్ష కథనం C) ముఖాముఖి D) సంభాషణ

**33.** గొప్పవారు త్యాగంతో కూడిన దీక్షను పూనారు. గొప్పవారు జనులదైన్యాన్ని రూపుమాపుతారు.

(సంశ్లిష్ట వాక్యంగా మార్చితే) ( )

**A)** గొప్పవారు త్యాగంతో కూడిన దీక్షను పూని, జనులదైన్యాన్ని రూపుమాపుతారు

**B)** గొప్పవారు త్యాగంతో కూడిన దీక్షను పూనుతారు మరియు జనులందరి రూపుమాపుతారు

**C)** గొప్పవారు త్యాగంతో కూడిన దీక్షను పూనారు. గొప్పవారు జనులందరి దైన్యాన్ని రూపుమాపుతారు

**D)** గొప్పవారు త్యాగంతో కూడిన దీక్షను పూని జనులందరి దీనస్థితిని రూపుమాపుతారు

**10వ తరగతి**

03T

Telugu (Composite Course)

Marks: 60

| S.No. | Academic Standards | Very Short Answer Questions | Short Answer Questions | Essay Type Questions | Objective Type Questions | Total |
|---|---|---|---|---|---|---|
| 1. | అవగాహన - ప్రతిస్పందన | 10x1=10 | | 1x5=5 | | 15 |
| 2. | స్వీయ రచన | | 3x3=9 | 3x5-15 | | 24 |
| 3. | సృజనాత్మకత | | | 1x6=6 | | 06 |
| 4. | పదజాలం | | | | 8x1=8 | 08 |
| **5**. | వ్యాకరణం | | | | 7x1=7 | 07 |
| | Total | 10 **(10)** | 3**(9)** | 6 **(26)** | 15 **(15)** | 29 **(60)** |

గమనిక: కింద సూచించిన విధంగా → 2 గంటలు

ఆయా ప్రశ్నలకు నిర్దేశించిన సమయం లోపల విద్యార్థులు సమాధానాలు రాయవలసి ఉంటుంది.

**అవగాహన – ప్రతిస్పందనకు - 30 ని॥లు**

పరిచిత గద్యం - **10** ని॥లు

అపరిచిత గద్యం - **10** ని॥లు

పద్యం పూరింపుకు - **10** ని॥లు

**స్వీయ రచనకు → 45 ని॥లు**

మూడు మార్కుల ప్రశ్నలకు → **15** ని॥లు

వ్యాసరూప ప్రశ్నలకు → **30** ని॥లు

సృజనాత్మకత → **15** ని॥లు

Objective Q. Bits → 30 m